# కాలము

**కాలము**

- **భూత**
- **భావిష్య**
- **వర్తమాన**

- ✓ కాలము సత్వ రజ తమో గుణములు లేని ఒక జడ ద్రవ్యము
- ✓ కాలము నిత్యము
- ✓ ఈ కాలమును బట్టియే వేగము, విలంబము, ఒక్కసారి ఇత్యాది వ్యవహారములు సంభవించును
- ✓ నిమేషము(రెప్పటికాలము), కాష్ఠ (15 నిమేషములు), కల ( 30 కాష్టలు), ముహూర్తము ( 30 కలలు), దినము, పక్షము, మాసము ,ఆయనము,సంవత్సరము మున్నగు వ్యవహారమునాకు ఈ కాలమే హేతుమగుచున్నది

| | |
|---|---|
| మనుష్య మాసము | పితృదేవతలకు ఒక దినము (అహో రాత్రులు) - మధ్యాహ్నం అమావాస్య |
| మనుష్య సంవత్సరము | దేవతతలకు ఒక దినము (అహో రాత్రులు) – ఉత్తరాయణం పగలు, దక్షిణాయనం - రాత్రి |
| చతుర్యుగము | దేవమానముచే 12,000 సంవత్సరములు |
| కృతయుగము | 4,000 సంవత్సరములు. (ధర్మము పరిపూర్ణముగా ఉండును) |
| త్రేతాయుగము | 3,000 సంవత్సరములు ( ధర్మము 3 పాదము, అధర్మము -1 పాదము) |
| ద్వాపరయుగము | 2,000 సంవత్సరములు ( ధర్మము 2 పాదము, అధర్మము -2 పాదము) |
| కలియుగము | 1,000 సంవత్సరములు ( ధర్మము 1 పాదము, అధర్మము -3 పాదము) |
| యుగముల సంధికాలము | 2,000 సంవత్సరములు |
| చతుర్ముఖుని పగలు/రాత్రి | 1,000 చతుర్యుగములు |
| చతుర్ముఖుని పగటికలము | 14 మనువులు, 14 ఇంద్రులు, 14 సప్తర్షులు (ఒక్కొక్క మనువు 71 చతుర్యుగములు జీవించుచుందురు) |
| చతుర్ముఖుని ఆయుషు | 100 సంవత్సరములు |

- ✓ ఇది అంతయు కాలాధీనము
- ✓ నిత్య,నైమిత్తిక, ప్రాకృత ప్రళయములు కాలాధీనములు
- ✓ అఖండకాలము నిత్యము
- ✓ నిమేషకలాష్టాదిరూపమయినకాలము కార్యమగును
- ✓ ఈశ్వరుడు లీలావిభూతిలో కాలాధీనుడుఅయి సృష్టి కావించును. నిత్యవిభూతియందు కాలమునకుస్వాతంత్ర్యం లేదు
- ✓ ఇట్టి కాలము ఈశ్వరునికి తన క్రీడలకు సాధన విశేషము